# మరుపురాని క్షణాలు

అడిస్ అబాబాలో ఒక స్నేహితు నింట దిగాము. రాత్రిభోజనాలయ్యాక సినిమా ప్రోగ్రామ్ పెట్టారు. స్నేహితుని భార్య జాయిదా సినిమాకు రావటానికి ఇష్టపడలేదు.

"రోజూ టి. వి. లో చూస్తూనే ఉన్నాం. యింకా దేనికి ?"

"ఇది జేమ్స్‌బాండ్ "థండర్ బాల్!" యెంత మంచి పిక్చరని" అని ఆమెతో పాటు అదిల్ అన్నాడు.

"మంచి పిక్చరయితేమీరేవెళ్ళండి, బాబూ"

"ఆంటీ రారాదూ .... ఢన్ ఢన్. ఢిషిమ్,ఢిషిమ్...యెంతబావుంటుందని సినిమా." వాడికి తెలిసింది అంతే కాబట్టి, మావాడు అడిగాడు.

"ఒరేయ్ నువ్వుచూచి రేపు నాకు చెప్పగలనిరా." జాయిదా మొండి కేసింది. నాకు పెద్ద యింటరెస్టులేదు. మా వాడు, ఆదిల్, మా వాడిని తీసుకుని అదిల్ కార్లో వెళ్లారు. నేను, జాయిదా టి. వి. దగ్గర కూర్చున్నాం.

"టి. వి. చూస్తూ హాయిగా అల్లుకోవచ్చు" అన్నది. చెరో అల్లిక పని పట్టుకుని కూర్చున్నాం. మొదట ఏవో స్పోర్ట్స్. తరువాత "బివిబిడ్" సినిమా చూపారు. పది న్నరకు వార్తలు ముగిశాయి. టి.వి. ఆపిలేచాం.

"నిద్రొస్తుందా ?" జాయిదా అడిగింది. లేదన్నాను.

"ఒకాట ఆడుదామా ?" పేక తెచ్చింది. ఇద్దరం కూర్చున్నాం. ఆట జోరుగా సాగుతుంది. పన్నెండు గంటలకు ఆవులింతలు రాసాగేయి.

"ఒక పని చేద్దామా ?" అన్నది ఉత్సాహంగా.

"ఏమిటి అమ్మా ఈ అర్ధరాత్రి" ఏ కేకు పిండో కలుపుతుందేమోనని నా భయం. తనే పిండివంట చేయాలన్నా వాతావరణము ప్రశాంతంగా ఉంటే బాగుంటుంది.

"భయపడకు. పిండివంట కాదు. మనము కారు తీసుకుని వెళ్ళి వాళ్ళని రిసీవ్ చేద్దాము. మళ్ళి చూచి వాళ్ళు దంగయి పోవాలి."

"అలాగే." నాకుఉత్సాహంవేసింది. బడినుంచి యింటికి, ఇంటినుంచి బడి కేగా కారు నడపటం. కాస్తదూరం వెళ్ళాలంటే మొగవారే కూర్చుంటారు డ్రైవింగ్ సీట్లో.

"జాయిదా ? వెళ్లేటప్పుడు నేను, వచ్చేటప్పుడు నీవు, నడుపుదాం."

"ఓ. కే. ఆదిల్ అంటాడు ఆడవారి ధైర్యం ఎంతని." ఇద్దరము కోట్లు వేసుకుని బయలు దేరాం. నేను కారు బయటకి తీశాను. జాయిదా గేటు లాక్ చేసింది. ఇసువురమూ ధైర్యంగా ముందుకసాగేం. ఆఫ్రికాహాల్ ముందు విపరీతమైన ఎత్తుంది. అది ఎక్కుతున్నాను ఎలాగో ఊపిరి బిగపట్టి. ఇంతలో ఎదురుగా పోలీస్ కనిపించాడు. గుండెలు జారుమన్నాయి. నాకు తెలియకుండానే హాండ్ బ్రేక్ ఫుట్ బ్రేక్ వేశాను.

మాదిరెడ్డి సులోచన

వాడు డ్రైవింగ్ లైసెన్స్ అడిగితే?

"వాడికే వస్తున్నాడు. ఏదిదారి ? నువ్వూరుకో నేను జవాబు చెబుతాను." అన్నది జాయిదా. డోరు తీసుకుని దిగింది.

"మిండినో ? (ఏమిటది)" అన్నాడు.

"బెంజీన్ ఎల్లమ్ (పెట్రోలు లేదు" ధైర్యంగా చెప్పింది.

"ఇజషల్ క్రిట్ నో (షెల్ చాలా దగ్గర]." అని వాడు మా కారును ముందుకుతొయ్యబోయాడు. కదలందే. తొందరలో జాయిదా ఏమో అంది.

"హాండ్ బ్రేక్ రలీజ్ చెయ్యి" అది రిలీజ్ చేస్తే కారు వెనక్కుపోతుందని తెలుసు. ఆ క్షణంలో బుర్రపని చేయలేదు. వెంటనే హాండ్ బ్రేక్ రిలీజ్ చేశాను. అంతే. ఎత్తునుండి కారు వెనక్కు జారనారంభించింది. జాయిదా, పోలీస్ అసహాయంగా చూడసాగేరు. నా పని ఆఖరని తలిచాను. ఒక అమెరికన్ యువకుడు లాండ్ రోలవరుతో ఫుల్ స్పీడ్‌లో వస్తున్నాడు. నా కారు వెళ్ళి ఆ కారుని కాస్త ఢీకొట్టి ఆగిపోయింది. ఆ కారు అడ్డు లేకుంటే పల్టీలుకొట్టేదే. అతను బ్రేకువేసి దిగాడు. నేను దిగాను.

"వాట్ ఈజ్ దిస్ ?" కోపంగా అడగబోయి మృదువుగా అడిగాడు.

"జస్ట్ కన్ఫ్యూజ్డ్" అన్నాను. అంత చలిలోను చెమటపట్టింది. ఇండికేటింగ్ లైట్స్ పాడయ్యాయి. అతని కారుకు పెద్ద డామేజ్ కాలేదు.

"సారీ!" అంది జాయిదా వస్తూ.

"పరవా" లేదు. మీ అడ్రసు ఇవ్వండి. అయిదు డాలర్లలో నా డామేజ్ రిపేర్ అయితే పరవాలేదు. అంతకు ఎక్కువైతే బిల్ పంపుతాను." అన్నాడాయువకుడు. బ్రతుకు జీవుడా అని, అతనికి థాంక్స్‌చెప్పి, కారు ప్రక్కకుతీసి స్టార్ట్ చేశాం. ఈ లోపల పోలీస్ పెట్రోల్ చూచాడు.

"బెంజీన్ మూలు ఆల్లే (పెట్రోలు నిండుగా ఉంది) అన్నాడు. అప్పుడు



లైసెన్స్ అడిగాడు. ఇంట్లో ఉందన్నాం "ఉషల్ నో. (అబద్ధం). నగే అండయ్యా పుసజో బేత్ హిడు" (రేపు కోర్టుకు వెళ్ళండి) ఏమో రాయబోయాడు.

"ఇకర్థ (క్షమించు) యెంతో ప్రతిమాలినాక, వార్నింగ్ ఇచ్చి వదిలాడు. ఈ సారి అడగకుండానే డ్రైవింగ్ సీటు జాయిదా కిచ్చేశాను,

"మేన్ రోడ్లపై తెల్లవార్లూ జవాన్లుంటారు. టర్నింగ్ దగ్గర రిస్క్ అవుతుందేమో, ఇండికేటర్స్ పాడయ్యాయి, సందులు చూసుకోవాలి." జాయి ప్రక్క లేన్లోకి తిప్పింది కారును.

"ఇటునుండి దారి ఉందా?" అన్నాను. చిక్కగా వున్న చీకటిలోకి చూస్తూ, నిజంగా యిండ్లముందుకూడా లైట్లు లేవు.

"దారి ఉంది కాని యెటునుండి వెడితే తొందరగా వెళ్తామో తెలియదు" అన్నది. కారు కదలి పదిహేను నిమిషాలు అయినట్లు అనిపించింది. దారి తగలటంలేదు. ధియేటరు రావటం లేదు, యెన్నడూ చూడని కొత్త వంతులు చూస్తూన్నాము.

"దారి తప్పామా జాయిదా?"

"అవును. జిమ్నా రోడుకు వచ్చి

నక్షున్నాము.' అంటూనే సడన్ బ్రేకులో కారాపింది. ఏమిటన్నట్టు ముందుకు చూచాను. కారుకు మీటరు దూరంలో ఒక మనిషి అడ్డంగా పడ్డాడు. నిర్మానుష్యంగా ఉన్న రోడ్డులో మనిషా!

"జాయిదా! కారు కార్పుర్గోడు వరకు రివర్సు తీసి, అటునుండి స్పీడు పెంచు. ఇదేమిటో పన్నాగంలావుంది." అన్నాను. జాయిదా రివర్సు గేరు వేస్తుండగానే దారికి అడ్డంగా ఉన్న మనిషి మెరుపులా దూకి, కిటికీలోంచి జాయిదా చెయ్యి పట్టుకున్నాడు. అతని చెయ్యి దులిపేసి ఒంటిచేత్తో స్టీరింగు తిప్పొచ్చు. కాని ఆ క్షణంలో బుర్ర మొద్దుబారిపోయింది. కడుపులో దేవినట్టు అయింది. నరాలన్నీ పట్టు తప్పాయి. చెమటలుపోశాయి. జాయిదా పరిస్థితి అలాగే అయింది. వాడు ఈల వేశాడు. మరో యిద్దరు పరుగెత్తుకు వచ్చారు. మేము అరిచినా చుట్టుపక్కల జనములేరు. ముగ్గురూ నల్లగా పొట్టి జుట్టుతో దృఢకాయుల్లా ఉన్నారు.

"ఉఁ తియ్యండి" ఒకడింగ్లీషుతో అన్నాడు. జాయిదా నావంక చూస్తూ ఆ క్షణంలో..వర్ణింపరాలవిగాని ఫీలింగ్...వెంటనే రెండు వాచీలు, తన చేతికున్న ఆరు బంగారు గాజులు, నా చేతికున్న రెండు తీసి యిచ్చాం.

"అవికూడా ..మెడవంక చూపాడు. జాయిదా చైను హుక్కు రావటం లేదు. వాళ్ళల్లో ఒకడు జాయిదావంక క్రూరమృగంలా చూచాడు. "కొంజో సేతియో" (అందమైన స్త్రీ) గుటకలు మింగాడు. భగవంతుడా! నీవు నిజంగా కళ్ళు విప్పి ఈ అన్యాయాన్ని చూస్తుంటే కాపాడు. మాశీలం కాపాడు దేవా!" అనుకున్నాను మనసులో. అప్రయత్నంగా.

"మనీ! (డబ్బు)" అధికారయుతంగా అడిగాడు.

"లేదు" అన్నది జాయిదా.

"ఆ వేషాలేం నా దగ్గర సాగవు. యెలాలేదు ఇంతబంగారం ఉండి, కార్లో ప్రయాణం చేయువారివద్ద డబ్బు లేదంటే నమ్మాలనేనా?" తీవ్రంగా అడిగాడు. నిజంగా ఆ క్షణంలో నాకు కోపం వచ్చింది. ఈ దేశంలో అతిధి కార్లకుగాని గాజులు చిన్ని చిన్ని ఆభరణాలు ఉంటాయి. మనము మొగవారిని పీడించు పుట్టింటివారిని వేధించుకొంటుంటాము. పెళ్ళిడుకు వచ్చిన బిడ్డమెడలో సన్నని తాడన్నాలేదు" అంటారు. ఆ బంగారు తాడే యమపాశం అవుతుందని వారికేం తెలుసు?

"ఉఁ! తియ్యండి. వెనుక సీట్లో ఏమేమి ఉన్నాయో!" ఏముంటాయి. తిరిగి చూచాను. సాయంత్రము బజారు వెళ్ళినప్పుడు కొన్న సాక్సు పొట్లాలు ఉన్నాయి. అవి కార్లోనే మరచిపోయాం.


"త్వరగా." వాడు జేబులోనుంచి చిన్న కత్తితీసి జాయిదా గుండెలదగ్గర పెట్టాడు. గుడ్డి వెన్నెలలో కత్తి తళ, తళ మెరుస్తుంది.

"తీస్తున్నాను ..." వణికే కంఠముతో వెనక్కు తిరిగి సాక్స్, బ్రెడ్డు పొట్లం తీశాను. నా ఆలోచనలు గిర్రున తిరిగాయి. దాంతో తృప్తిపడక అవమానిస్తాడా? కాదు పాకెట్స్ తీస్తారా? మా గతేమిటి?"

ఆ కత్తి తీయి ముందు" అన్నాను. సాక్స్‌మూట అందిస్తూ. వాడు కత్తి తీసి విజయసూచకంగా చిరునవ్వు నవ్వాడు. ఇంకేం ఉన్నాయోనని వెనక్కి తడుముతున్నాను.

"అన్నీ యిచ్చినా మనల్ని వదలరు. కారుభాగాలన్నీ లాక్కుపోతారు. ఎంత దుష్ట ఘడియన బయలుదేరేమో ..." జాయిదా గుణుగుతుంది. వాళ్ళేదో అంటున్నారు. నా చేతికి దొరికిన వస్తువును చూడగానే యెక్కడలేని ధైర్యం వచ్చింది. వెంటనే దాన్ని బయటకు తీసి వానికి గురిపెట్టాను. క్షణంలో రోడ్డుదాటి ఒకటే పరుగు అచేతనంగా ఉన్న జాయిదా ఏమిటన్నట్టు చూచింది. నా చేతిలో సాయంత్రం పదిహేను డాలర్లు పెట్టి బాబు కొన్న టాయ్‌గన్ చూచి ఆశ్చర్యపోయింది.

"రివర్స్ తీయి అలస్యం వద్దు" అంతే కారు బంతిలా వెనక్కుదొర్లింది. క్రాసు రోడ్డునుంచి థర్డ్ గేరులోవేసి ఆక్సిలరేటర్ నొక్కింది. ఇద్దరం



"ఆదేమిటోయ్ రంగనాథం- అర గంటనుంచీ చెవి దగ్గర ఫోను పెట్టుకుని నిలబడ్డావ్ మాటా మంతీ లేకుండా ..."

"ష్....అరె కయ్యా బాబూ ... అవతల మావిడ మాటాడుతోంది...."

గుండెలనిండా గాలి పీల్చుకున్నాం. మా తొందరలో మా కారు రాంగ్ సైడున వెళ్తుందన్న సంగతే తెలియదు. యెదురుగా ఓ వ్యాన్ వస్తుంది.

"జాయిదా! ఓహ్! ఈ ప్రక్కకు తిప్పి బ్రేకు వెయ్యి" గట్టిగా అరిచాను. బ్రేకు నొక్కబోయి ఆక్సిలరేటరనే నొక్కింది. యెదురుగా హారన్‌తో భూతంలా వచ్చే వ్యాన్ కనిపించింది. భయంతో కళ్ళు మూసుకున్నాను.

మర్నాడు కళ్ళు విప్పేసరికి, హెల్‌సిలాసి ఒక హాస్పటల్ బెడ్డుపై ఉన్నాను. చుట్టు కలయ చూచాను. దూరంగా

నప్పు ఏదో చేసుకుంటుంది. లేవ బోయాను. ఒళ్లంతా నొప్పులే. నుదుట బాండేజి కట్టి ఉంది. లీలగా రాత్రి జరిగిన విషయము గుర్తుకు వచ్చింది. జాయిదా ...జాయిదా, ఏది ? లేవ బోయాను.

"నో....నో..." నర్సు వచ్చి ఆపింది.

"సర్స్ మంచి స్త్రీ ." యెలా అడగాలో తెలియలేదు.

"కాస్త దెబ్బలు యెక్కువే తాకాయి. కాని ప్రమాదంలేదు" అన్నది. అమ్మయ్య అనుకున్నాను. ఆదిల్ మావారు గదిలోకి వచ్చారు. కళ్ళు మూసుకున్నాను.

"భాయిసాబ్ ! నేను యిలాంటిది శంకించే యెప్పుడూ ఒంటరిగాపంపను. యెందుకు వెళ్ళినట్లో."

"యెందుకు వెళ్ళితే ఏం ? పెద్ద గండం గడిచింది." ఒక గండమేనా? అన్నీ చెబితే యెంత కంగారో మనము ఏర్పరుచుకున్న నమ్మకాలు ఉట్టివేనా? ఆ సమయములో పురుషులయినా ఏం చేస్తారు !

"సమయానికి మనము పోలీస్ స్టేషన్లో ఉండటము మంచిదయింది;" మేము యింటికి రాకపోతే వెతకటానికి బయలుదేరాడన్నమాట. అవును. తము బయలుదేరి అక్కడక్కడ బాగానే తిరిగారు, కళ్ళు విప్పటానికి ధైర్యం చాలదు.

మూడురోజుల తరువాత ఇంటికి వచ్చాము. ఆ రోజు సంగతులు తలుచుకుని నేను, జాయిదా, భయంతో వణికిపోతున్నాం.

"గుడ్‌మార్నింగ్ బ్రేవ్ వుమెన్" బిల బిలమంటూ, పదిమంది భారతీయులు వచ్చారు.

"మీ అడ్వెంచర్స్ చెప్పండి." అందరూ వేళాకోళం చేశారు. ఏది ఏమైనా ఈ విషయము యెన్నడూ మరచిపోలేను. ఎర్రరైనుతో మార్క్ చేయవల్సిన రోజు.

---

## ★ తక్షణ కర్తవ్యం :

రాత్రి నిద్రలోనే తనభార్య చనిపోయినట్లు ప్రొద్దున లేవ గానేసాయిబ్ చూశాడు. వెంటనే వంటవాడిని పెద్ద కేకలేసి పిల్చాడు. "ఒరేయ్, ఈ రోజు బ్రేక్‌ఫాస్టుకి ఒక గుడ్డే ఉడకపెట్టు సుమా !" అన్నాడు.